ఓదెల: ఓదెలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

'ఓటు' వినియోగంపై అవగాహన

ఓదెల, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ యాకన్న కోరారు. శనివారం ఓదెలలో ఓటు హక్కు వినియోగంపై మండలకేంద్రంలో ర్యాలీ తీసి, ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత కీలకమన్నారు. ఇక్కడ ఎంపీడీవో తిరుపతి, డాక్టర్ షహబాజ్‌ఖాన్, ఆర్ఐలు బండ రాజేందర్, నర్సింగం, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య ఉన్నారు.

ప్రలోభాలకు ఆశపడి ఓటేయద్దు

సుల్తానాబాద్, ఏప్రిల్ 20: మీ ఓటే ప్రశ్నించే గొంతుక కావాలని, ప్రలోభాలకు ఆశపడి ఓటేయద్దని హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ధనపురి సాగర్‌పటేల్, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సంస్థ ఆధ్వర్యంలో నా ఓటే నా అయుధం అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను శనివారం సుల్తానాబాద్‌లో అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదనీ, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. నిజాయితీగల నాయకుడిని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు కొండకింది వేణుగోపాల్‌శర్మ, జిల్లా రమణ, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

అమ్మవారి దయతో కొప్పుల గెలుపు ఖాయం

● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

అనాథ వృద్ధులకు ఆహారం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

కోల్‌సిటీ, ఏప్రిల్ 20: విజయదుర్గ అమ్మవారి దయతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయం ఖాయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఈశ్వర్ జన్మదినం సందర్భంగా గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ధర్మశాస్త్ర నిత్యన్నదాన వేదికలోని అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తనకు దేవుడిచ్చిన అన్నవోలే ఎల్లప్పుడు వెన్నంటి ఉండే వ్యక్తి ఈశ్వర్ అని చెప్పారు. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా, సింగరేణి కార్మికుడిగా పోరాట తత్వం కలిగిన ఈశ్వర్‌ను గెలిపించుకుంటేనే మనకు నిత్యం అందుబాటులో ఉంటాడన్నారు. వలసవచ్చి పెద్దపల్లిలో తిష్టవేసి రాజకీయాలు చేస్తున్న కుటుంబాన్ని తరిమికొట్టాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
HOUSE FOR SALE

★కరీంనగర్ రేకుర్తి హైవే అతి సమీపంలో గల ఇండిపెండెంట్ హౌజ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి సెల్ నెంబరు: 9440322254.
NTK-00000
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రజా సంఘాల జేఏసీకి సురేందర్ రాజీనామా

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 20: తెలంగాణ అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బొంకూరి సురేందర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2001 నుంచి ఇప్పటి వరకు దళిత సంఘాల్లో చురుగ్గా పనిచేసి దళిత సమస్యల పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 20: మండలంలోని కనుకుల, రామునిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సహకార అధికారి శ్రీమాల సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సువర్ణ, సంఘం కార్యదర్శి శంకరయ్య తదితరులు ఉన్నారు.

'అమ్మకథ' పోస్టర్ ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ఏప్రిల్ 20: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కొలిపాక శ్రీకాంత్ ఒక తల్లి కష్టాలు, అవమానాలు భరిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ బాధలను వివరిస్తూ రచించిన అమ్మకథ వీడియో పాటను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను అభినందించారు. ముమ్ముందు సామాజిక నేపథ్యం ఉన్న పాటలను రాయాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, నాయకుల తూటీ రఫీ, కోల విజయ్ తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంల తరలింపు

● పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లిలోని స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంల తరలింపును పరిశీలిస్తున్న ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్ 20: పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంలను తరలిస్తున్నామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. శనివారం పెద్దపల్లి మార్కెట్ యార్డులోని గోదాం నంబర్ 3లో భద్రపరిచిన ఈవీఎంలను అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్‌రూంలకు మొదటి ఈవీఎం ర్యాండమైజేషన్‌లో కేటాయించిన ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని చెప్పారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన 325 బ్యాలెట్, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వీవీ ప్యాట్లు ఎన్టీపీసీ జడ్పీస్కూల్‌లో, మంథనికి కేటాయించిన 362 బ్యాలెట్, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వీవీప్యాట్లు రామగిరి జేఎన్టీయూలోకి పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన 362 బ్యాలెట్, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వీవీ ప్యాట్లు పెద్దపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తామని తెలిపారు. ఇక్కడ పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రకాశ్ ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి

● ఫుడ్ పాయిజన్‌పై అధికారుల విచారణ ● ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్ దవాఖానలో విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ఏప్రిల్ 20: మున్సిపల్ పరిధిలోని శాస్త్రీనగర్‌లో గల సోషల్ వేల్ఫేర్ పాఠశాలలో టిఫిన్ తిని 35 మంది ఆస్వస్థతకు గురైన విద్యార్థులకు మైరుగైన వైద్యం అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు వైద్యులను అదేశించారు. శనివారం సాయంత్రం సుల్తానాబాద్ దవాఖానాలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సంఘటన గురించి తెలుసుకున్నారు. ఘటనపై అధికారుల నుంచి నివేదిక అందించాలని సూచించారు. ఈ సంఘటనపై శనివారం రిజినల్ డైరెక్టర్ మేరి, డీఎస్‌డబ్ల్యూవో నాగలేశ్వర్, ఏఓ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్ విచారణ చేపట్టారు. జరిగిన తీరుపై వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. నాసిరకం ఫుడ్‌తోనే సమస్య తలెత్తిందన్నారు. కాగా, ఈ ఘటన జరిగిన రెండు రోజుల వరకు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు అరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తిచేశారు.

జాగ్రత్తలు తీసుకుంటున్నాం

సుల్తానాబాద్ గురుకుల పాఠశాలలో ఈ నెల 18న 24 మంది విద్యార్థులు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు లోను కాగా, విద్యార్థుల ఆరోగ్యం పై అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించి ఈనెల 19న డిశ్చార్జ్ చేసి హాస్టల్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందులో ఇద్దరు విద్యార్థులకు తిరిగి కడుపు నొప్పి రావడంతో జిల్లా దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపినట్లు చెప్పారు. పాఠశాల క్యాటరింగ్ కాంట్రాక్టర్‌కు మెమో జారీ చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఇసుకపై హక్కు ప్రజలకా? కాంట్రాక్టర్లకా?

ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ మహిళా నేత దాసరి ఉష

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 20: ఇసుకపైన హక్కు ప్రజలకా? కాంట్రాక్టర్లకా? అనే విషయంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కదంబాపూర్ ఇసుక రీచ్‌ను శనివారం ఆమె సందర్శించారు. ఇసుక రీచ్‌ల ఏర్పాటుతో భూగర్భ జలాలు అడుగంటి తాగు, సాగునీటి గోసపడాల్సి వస్తుందన్నారు. రీచ్‌లను వెంటనే నిలిపివేయాలని, లేదంటే పార్టీ శ్రేణులతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కోడెం అజయ్, నాయకులు వహీద్, కుమార్, హరికృష్ణ, అజయ్, రవీందర్‌రెడ్డి, శివకుమార్, పవన్ ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

చీకురాయిలో చేతిపంపును పరిశీలిస్తున్న ఎంపీవో

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్20: ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టామని పెద్దపల్లి మండల పంచాయతీ అధికారి సుదర్శన్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని చీకురాయి, రాంపల్లి గ్రామాలను శనివారం ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చేతి పంపులను పరిశీలించారు. నీటి లభ్యతపై ఆరా తీశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు రాధ, శంకరయ్య ఉన్నారు.

ఆస్తి పన్ను రాయితీపై విస్తృత ప్రచారం చేయండి

కోల్‌సిటీ, ఏప్రిల్ 20: ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ పొందడానికి ఈనెల 30తో గడువు ముగుస్తున్నందున మిగిలిన ఈ పది రోజుల్లో సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. శనివారం బల్దియా కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతిల్లు ఉన్న వారు తప్పనిసరిగా ఇంకుడుగుంత నిర్మించుకోవాలని సూచించారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. సమయ పాలన పాటిస్తూ కార్యాలయ పని వేళల్లో అందుబాటులో ఉండాలన్నారు. కార్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఈ చిన్నారావు, ఈఈ సుచరణ్, ఏసీపీ శ్రీనివాసరావు ఉన్నారు.

ఎడ్ల బండ్ల పోటీలు

జూలపల్లి, ఏప్రిల్ 20: పెద్దాపూర్ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద శనివారం బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎండ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకే ఏటా ఎడ్ల బండ్ల పోటీలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నట్లు లక్ష్మణ్ పేర్కొన్నారు. జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, పెద్దాపూర్‌కు చెందిన మూడపెల్లి స్వామి, అరికోళ్ల శంకర్ వెండి బహుమతులు అందజేశారని వెల్లడించారు. ప్రథమ స్థానంలో నిలిచిన దాడి రవికి పది తులాల వెండి, ద్వితీయ స్థానం సాధించిన తమ్మడి ప్రవీణ్‌కు 5 తులాలు, తృతీయ స్థానంలో నిలిచిన తమ్మడి ప్రమోద్‌కు మూడు తులాల వెండి బహుమతులు అందించి శాలువాలు కప్పి సన్మానించారు.

లైవ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

గోదావరిఖని, ఏప్రిల్ 20: సింగరేణి మాజీ ఉద్యోగులకు జారీ చేసిన సీపీఆర్ ఎంఎస్ మెడికల్ కార్డుల రెన్యువల్‌కు ఏటా నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ కోరారు. కానీ, దాదాపు 1231 మంది మాజీ ఉద్యోగులు, వారి భార్యలు గత నవంబర్ నెల నుంచి ఇప్పటివరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదని వెల్లడించారు. దీంతో వారి మెడికల్ కార్డు సేవలు నిలిచిపోయాయనీ, ఇప్పటికైనా లైవ్ సర్టిఫికెట్‌ను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

గురుకుల ఫలితాల్లో అభిజిత్ ప్రతిభ

మంథని రూరల్, ఏప్రిల్ 20: ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ఖానాపూర్ విద్యార్థి అభిజిత్ ప్రతిభ చూపి సీటు కైవసం చేసుకున్నాడు. రెండు రోజుల క్రితం వెలువడిన ఫలితాల్లో ఖానాపూర్‌కు చెందిన మాదరి రజిత- వెంకటేశ్ దంపతుల కుమారుడు అభిజిత్ మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశం సంపాదించాడు. అభిజిత్‌ను గ్రామస్తులు, స్థానిక ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్డీవోకు ఫిర్యాదు

మంథని, ఏప్రిల్ 20: అక్రమ వే బ్రిడ్జి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు ముత్తారం మండలం ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంపల్లి మానేరు పరివాహక ప్రాంతంలోని ఇసుక రీచ్‌ల వద్ద నిర్వహించిన వే బ్రిడ్జిని కొంత మంది అక్రమార్కులు సంపాదనే ధ్యేయంగా ఎక్కడ పడితే అక్కడ నిర్వహిస్తున్నారన్నారు. ఖమ్మంపల్లి పరిధిలోని రంగయ్యపల్లి ప్రాంతంలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సబ్ స్టేషన్ ఎదుట రాత్రికి రాత్రే వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

పెళ్లికి ఆర్థిక సాయం

కమాన్‌పూర్,ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ఇస్లాం నగర్‌కు చెందిన పేదింటి ఆడబిడ్డ సానియా పెళ్లికి రూ.24వేల ఆర్థిక సాయాన్ని సీనియర్ జర్నలిస్టు జబ్బర్‌ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. తమ కూతురు వివాహానికి సహాయం చేయాలని సానియా తల్లి కోరగా దీనితో జబ్బర్ ఖాన్ తమ బంధు మిత్రుల సహాయంతో రూ.24వేలు జమ చేశారు. ఈనెల 21న పెళ్లి సందర్భంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో నగదు అందజేశారు. ఇక్కడ షౌకత్ ఖాన్, లల్లు, బాబా సయ్యద్, నజీబ్, అష్జల్, ఆస్గర్ అలీం, మొయిన్ ఉన్నారు.

కార్మికుల పనివేళల మార్పిడిపై హర్షం

రామగిరి, ఏప్రిల్ 20: ఎండ తీవ్రత దృష్ట్యా సింగరేణి ఆర్జీ-3 యాజమాన్యం తోటమాలి, నర్సరీ కార్మికుల పని వేళలు మార్చాలని ఐఎఫ్‌టీయూ చేసిన విజ్ఞప్తి మేరకు ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు స్పందించి పని వేళలు మార్చడంపై ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు శనివారం కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేఖర్, నరేందర్, మహేందర్, నరేశ్, సంతోష్, తిరుమల, రేణుక, లక్ష్మి, పద్మ ఉన్నారు.

ఇసుక లారీ పట్టివేత

ముత్తారం, ఏప్రిల్ 20: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని ముత్తారం పోలీసులు పట్టుకున్నారు. సీతంపేట శివారులో అక్రమంగా ఇసుకను తరలించి నిల్వచేసి రాత్రికిరాత్రి లారీల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఇసుక లారీని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పెద్దపల్లిటౌన్: స్ఫూర్తి కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కేక్ కట్ చేసి.. పండ్లు పంపిణీ చేసి

● ఘనంగా పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదినం

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 20: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు జిల్లాలో ఘనంగా జరిపాయి. ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్‌వై నేత శ్రీకాంత్ రక్తదానం చేశాడు. స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు పెరుమాండ్ల రవళి, ఎండీ ఖాదర్, మెగిళి తిరుపతి, ధర్మల రవి, గడ్డం శ్యామ్, శ్రీధర్‌పటేల్, పోలవేన నరేశ్, ఆవుల సంతోశ్, కొంకటి తిరుపతి, జయరాజ్, జునైద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, ఏప్రిల్ 20: కొప్పుల జన్మదిన సందర్భంగా గోపరపల్లిలో శనివారం కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు మద్దెనవేని రవి, కాశవేని నరేశ్ తదితరులు ఉన్నారు.

జూలపల్లి, ఏప్రిల్ 20: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈశ్వర్ మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆ కాంక్షించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నేతలు పొలవేని సతీశ్, బాణాల కొమురయ్య, అంకూస్, మేర శ్రీనివాస్, చుక్క మల్లేశం ఉన్నారు.

ధర్మారం,ఏప్రిల్20: మండలంలోని దొంగతుర్తి గ్రామంలో శనివారం రాత్రి కొప్పుల జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో గ్రామ ఎంపీటీసీ దాడి సదయ్య, పార్టీ గ్రామాధ్యక్షుడు బాలసాని లింగయ్యతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ముత్యాల చంద్ర శేఖర్, నాయకులు బండి సురేశ్, మేరుగు మహేశ్, పెర్క బాణేష్, సంకరి రాజయ్య, వేల్పుల కుమార్, వేల్పుల జోగయ్య ఉన్నారు.

మనోచైతన్యలో ..

గోదావరిఖని, ఏప్రిల్ 20: గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ మనోచైతన్య కేంద్రం నిర్వహణకు తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

'ఖని'లో ఆగని కూల్చివేతల పర్వం

● అదును చూసి పడగొడుతున్న బల్దియా సిబ్బంది

లక్ష్మీనగర్‌లో అక్రమ కట్టడాన్ని తొలగిస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ, ఏప్రిల్ 20: రామగుండం బల్దియాలో కూల్చివేతల పర్వం ఆగడం లేదు. రోడ్ల వెడల్పు, అభివృద్ధి పనుల పేరిట రామగుండం నగర పాలక సంస్థ అక్రమ కట్టడాల కూల్చివేతకు నడుం బిగించింది. కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఇందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఖని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో 40 ఏళ్లుగా ఉన్న ఓల్డ్ అశోక థియేటర్ నుంచి మొదలైన కూల్చివేతలు కొనసాగుతూ ఉన్నాయి. ఆ తర్వాత రోజు పోచమ్మ మైదానంలోని అక్రమ కట్టడం, ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని వివిధ కట్టడాలను అక్రమమని చెబుతూ కూల్చివేశారు. ఈ నేపథ్యంలో శనివారం మళ్లీ లక్ష్మీనగర్‌లోని ఓల్డ్ అశోక్ సెంటర్‌లో సింగరేణి క్వార్టర్లకు ఆనుకొని ఉన్న ప్రైవేటు దుకాణాలను నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్‌ల పర్యవేక్షణలో జేసీబీ సాయంతో కూల్చివేతకు ఒడిగట్టారు. దీంతో స్థానిక వ్యాపారులు, ఆ క్వార్టర్ల యజమానులు అక్కడకు చేరుకొని అధికారులతో వాగ్వాదానికి దిగారు. కమిషనర్ జోక్యం చేసుకొని సింగరేణి అధికారులతో ఫోన్‌లో చర్చించారు. సింగరేణి క్వార్టర్ల పరిధి దాటి రోడ్డు పై ఉన్న నిర్మాణాలను కూల్చివేయాల్సిందేనని కమిషనర్ చెప్పారు. వ్యాపారులు తమంతట తాము ఖాళీ చేయాలని తేల్చిచెప్పారు. కాగా, కొన్ని రోజులుగా నగర పాలక అధికారులు కేవలం ఓల్డ్ అశోక్ థియేటర్ సెంటర్‌లోని నిర్మాణాలను మాత్రమే కూల్చివేయడం, నగరంలో మరెక్కడా అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకపోవడం చర్చనీయాంశంగా మారుతోంది. ప్రజలు ఇందులోని మతలబు ఏంటని సందేహం వ్యక్తం చేస్తున్నారు.

పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

కొమురయ్యగౌడ్‌కు నియమాక పత్రం అందిస్తున్న పరశురాంగౌడ్

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 20: బహుజన రాజ్యం సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి పరుశురాంగౌడ్ కోరారు. శనివారం పెద్దపల్లిలో నిర్వహించిన సంఘం జిల్లా సమావేశానికి హాజరై మాట్లాడారు. పాపన్న గీతా కార్మికులకు రావాల్సిన సౌకర్యాలు, హక్కుల కోసం నూతనంగా ఎన్నికైన నాయకులు కృషి చేయాలన్నారు. తాటి, ఈత చెట్టు ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఖర్చుల కింద ఇచ్చే రూ. 50 వేలను రూ. 1 లక్షకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పడాల కొమురయ్యగౌడ్‌ను నియమించారు. జిల్లా, అనుబంధ కమిటీలను ఎన్నుకున్నారు. ఇక్కడ సంఘం నాయకులు సింగం సత్తయ్యగౌడ్, గోపగాని సారయ్యగౌడ్, కోల లక్ష్మణ్‌గౌడ్, బాలసాని వెంకటేశంగౌడ్, ముత్యం శంకర్‌గౌడ్, తాళ్లపల్లి లింగయ్యగౌడ్ ఉన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

● అందోళనలో రైతులు.. ఆదుకోవాలని వేడుకోలు

వర్షం నీరులో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 20: చేతికందిన పంట అకాల వర్షంతో తడిసి ముద్దయింది. శనివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో రైతులు అందోళన చెందుతున్నారు. సుల్తానాబాద్ పట్టణంతో పాటు సుగ్లాంపల్లి, పూసాలలో దంచికొట్టిన వాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు తడిసిపోయాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండ